**<u>ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సిఆర్డిఏ)</u>**

**<u>కమిషనర్ కార్యాలయము, లెనిన్ సెంటర్, విజయవాడ-520002.</u>**

**ప్రచురణార్ధము**

**తేదీ: 30.08.2025**

**అమరావతిలో CRDA, NICMAR ఆధ్వర్యంలో నిర్వహించిన HSEM వర్క్‌షాప్ విజయవంతం**

ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(APCRDA) ఆధ్వర్యంలో ఆగస్టు 29, 30 తేదీలలో “నిర్మాణ ప్రాజెక్టులలో ఆరోగ్య భద్రత, పర్యావరణ అంశాల నిర్వహణ(HSEM)” పై అమరావతిలోని SRM యూనివర్సిటీలో జరిగిన ఎగ్జిక్యూటివ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లోని నిక్‌మార్ యూనివర్సిటీ(NICMAR)తో CRDA అధికారులు సంయుక్తంగా నిర్వహించారు. అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా నిర్మించే కృషిలో భాగంగా ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు, కన్సల్టెంట్లు తదితర భాగస్వాములకు నైపుణ్య వృద్ధిని అందించే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

ఆగస్టు 30న జరిగిన కార్యక్రమంలో CRDA కమిషనర్ కె. కన్నబాబు, IAS గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మొత్తంగా 165 మందికి పైగా అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. వారిలో CRDA అధికారులు, సిబ్బంది, PgMC- ప్రోగ్రాం మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ, PMC- ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీల సిబ్బంది, రాజధాని పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు ఉన్నారు. కార్యక్రమంలో భాగంగా హాజరైనవారంతా భద్రతా ప్రతిజ్ఞ చేశారు.

వర్క్‌షాప్‌లో కమిషనర్ గారు మాట్లాడుతూ..రాజధాని నిర్మాణంలో వరల్డ్ బ్యాంక్, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ వంటి అంతర్జాతీయ ఫండింగ్ సంస్థల నిబంధనలు, ప్రమాణాలను తప్పనిసరిగా పాటించడం ఎంతో కీలకమని పేర్కొన్నారు. “Upskilling, Reskilling, Cross-skilling" అనే అంశాలు ఈ రోజులలో తప్పనిసరి వృత్తి ప్రమాణాలని గుర్తు చేశారు. వృత్తి నిపుణులు తమ పనిచేస్తున్న ప్రాజెక్టుల స్వభావం, నాణ్యత తదితర అంశాల గురించి లోతైన అవగాహన కలిగి ఉండాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి శిక్షణా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ అధికారులు, నిపుణుల నైపుణ్యాన్ని పెంపొందించడానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి తోడ్పడిన హైదరాబాద్ నిక్‌మార్ యూనివర్సిటీ వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమగ్రమైన శిక్షణ షెడ్యూల్ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన నిక్‌మార్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ డీన్ డా. సర్వేష్ మిశ్రా గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వర్క్‌షాప్ నిర్వహణకు సహకరించిన SRM యూనివర్సిటీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.

రెండు రోజుల కార్యక్రమంలో HSEకి సంబంధించిన చట్టపరమైన, నియంత్రణాత్మక ఫ్రేమ్‌వర్క్, మేనేజ్‌మెంట్ సిస్టమ్ అభివృద్ధి, భద్రతా ప్రమాణాలు, అత్యవసర పరిస్థితులను సమర్ధవంతంగా నిర్వహించే విధానం తదితర అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. డా. సర్వేష్ మిశ్రా, ఎం. కామరాజన్, ప్రొఫెసర్ విష్ణు నంబూదిరి, ఇండస్ట్రీ రిలేషన్స్ ఆఫీసర్ SVS శ్రీకర్ ఈ అంశాలపై సెషన్లను నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా అమరావతి అభివృద్ధి ప్రాజెక్టులో పాల్గొనే ప్రతీ ఒక్కరి ఆరోగ్య భద్రత, పని ప్రాంతాలలో సమగ్రమైన భద్రత, పర్యావరణ సహితంగా ప్రాజెక్టు నిర్వహణ ప్రధాన లక్ష్యాలుగా కొనసాగుతాయని CRDA మరోసారి స్పష్టం చేసింది.

**<u>NICMAR సంస్థ నేపథ్యం:</u>**

హైదరాబాద్‌లోని నిక్‌మార్ యూనివర్సిటీ(గతంలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్‌గా వ్యవహరించేవారు) దేశంలో అగ్రగామి విద్యాసంస్థలలో ఒకటి. నిర్మాణ కార్యకలాపాల నిర్వహణ, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్, హెల్త్–సేఫ్టీ–ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్(HSEM) తదితర రంగాలలో నాణ్యమైన విద్య, పరిశోధన అందించడం ఈ సంస్థ యొక్క ప్రధాన లక్ష్యం.

**కమిషనర్,**

**ఏపీ సిఆర్డిఏ.**

వార్త

31 Aug 2025 - Page 5

# అమరావతిలో సిఆర్డీఏ, నిక్‌మార్ ఆధ్వర్యంలో హెచ్ఎస్ఇఎం వర్క్‌షాప్ విజయవంతం

గుంటూరు–ప్రభాతవార్త ప్రతినిధి, ఆగస్టు 30: ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఎపి సిఆర్డీఏ) ఆధ్వర్యంలో ఆగస్టు 29, 30 తేదీల్లో 'నిర్మాణ ప్రాజెక్టులలో ఆరోగ్య భద్రత, పర్యావరణ అంశాల నిర్వహణ(హెచ్ఎస్ఇఎం) పై అమరావతిలోని ఎస్ఆర్ఎంయూనివర్సిటీలో జరిగిన ఎగ్జిక్యూటివ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లోని నిక్‌మార్ యూనివర్సిటీ (ఎన్ఐసిఎంఎఆర్) తో సిఆర్‌డిఎ అధికారులు సంయుక్తంగా నిర్వహించారు. అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా నిర్మించే కృషిలో భాగంగా ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు, కన్సల్టెంట్లు తదితర భాగస్వాములకు నైపుణ్య వృద్ధిని అందించే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆగస్టు 30న జరిగిన కార్యక్రమంలో సిఆర్‌డిఎ కమిషనర్ కె. కన్నబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మొత్తంగా 165 మందికి పైగా అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. వారిలో సిఆర్‌డిఎ అధికారులు, సిబ్బంది, పిజి ఎంసి ప్రోగ్రాం మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ, పిఎంసి ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీల సిబ్బంది, రాజధాని పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు ఉన్నారు.






కార్యక్రమంలో భాగంగా హాజరయ్యారు. అనంతరం భద్రతా ప్రతిజ్ఞ చేశారు. వర్క్‌షాప్‌లో కమిషనర్ మాట్లాడుతూ..రాజధాని నిర్మాణంలో వరల్డ్ బ్యాంక్, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ వంటి అంతర్జాతీయ ఫండింగ్ సంస్థల నిబంధనలు, ప్రమాణాలను తప్పనిసరిగా పాటించడం ఎంతో కీలకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి శిక్షణా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ అధికారులు, నిపుణుల నైపుణ్యాన్ని పెంపొందించడానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి తోడ్పడిన హైదరాబాద్ నిక్‌మార్ యూనివర్సిటీ వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమగ్రమైన శిక్షణ షెడ్యూల్ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన నిక్‌మార్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ డీన్ డా. సర్వేష్ మిశ్రా గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వర్క్‌షాప్ నిర్వహణకు సహకరించిన యూనివర్సిటీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. రెండు రోజుల కార్యక్రమంలో చట్టపరమైన, నియంత్రణాత్మక ఫ్రేమ్‌వర్క్, మేనేజ్‌మెంట్ సిస్టమ్ అభివృద్ధి, భద్రతా ప్రమాణాలు, అత్యవసర పరిస్థితులను సమర్ధవంతంగా నిర్వహించే విధానం తదితర అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. డా. సర్వేష్ మిశ్రా, ఎం. కామరాజన్, ప్రొఫెసర్ విష్ణు నంబూదిరి, ఇండస్ట్రీ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీకర్ ఈ అంశాలపై సెషన్లను నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా అమరావతి అభివృద్ధి ప్రాజెక్టులో పాల్గొనే ప్రతీ ఒక్కరి ఆరోగ్య భద్రత, పని ప్రాంతాలలో సమగ్రమైన భద్రత, పర్యావరణ సహితంగా ప్రాజెక్టు నిర్వహణ ప్రధాన లక్ష్యాలుగా గా కొనసాగుతాయని స్పష్టం చేశారు.

ఆంధ్రప్రభ
Estd 1938
www.prabhanews.com
Journalism first!

# పర్యావరణహితంగా రాజధాని పునర్నిర్మాణం

- సీఆర్‌డీఏ ఆధ్వర్యంలో భద్రతా ప్రతిజ్ఞ



**అమరావతి, ఆంధ్రప్రభ ప్రతినిధి:** రాజధాని అమరావతి నిర్మాణంలో కార్మికుల భద్రత.. పర్యావరణ పరిరక్షణ కీలక అంశాలని, దీనికి కట్టుబడి నిర్మాణ సంస్థలు ముందుకు సాగాలని సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు ఉద్ఘాటించారు. రాజధాని 'నిర్మాణ ప్రాజెక్టులలో ఆరోగ్య భద్రత, పర్యావరణ అంశాల నిర్వహణ (హెచ్‌ఎస్‌ఈఎం)" పై అమరావతి ఎస్‌ఆర్ఎం యూనివర్సిటీలో జరిగిన ఎగ్జిక్యూటివ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లోని నిక్‌మార్ యూనివర్సిటీ(ఎన్‌ఐసీఎంఏఆర్), సీఆర్‌డీఏ అధికారులు సంయుక్తంగా నిర్వహించారు. అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా నిర్మించే కృషిలో భాగంగా ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు, కన్సల్టెంట్లు తదితర భాగస్వాములకు నైపుణ్య వృద్ధిని అందించే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని గత రెండు రోజులుగా నిర్వహిస్తున్నారు. శనివారం జరిగిన ముగింపు కార్యక్రమానికి సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొత్తం 165 మందికి పైగా అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. సీఆర్‌డీఏ అధికారులు, సిబ్బంది, ప్రోగ్రాం మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ, ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీల సిబ్బంది, రాజధాని పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు ఈ సందర్భంగా భద్రతా ప్రతిజ్ఞ చేశారు. కమిషనర్ కన్నబాబు మాట్లాడుతూ మాట్లాడుతూ..రాజధాని నిర్మాణంలో వరల్డ్ బ్యాంక్, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ వంటి అంతర్జాతీయ ద్రవ్య సంస్థల నిబంధనలు, ప్రమాణాలను తప్పనిసరిగా పాటించడం ఎంతో కీలకమన్నారు. అప్ స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్, క్రాస్ స్కిల్లింగ్ అనే అంశాలు తప్పనిసరి వృత్తి ప్రమాణాలని గుర్తు చేశారు. రెండు రోజుల కార్యక్రమంలో హెచ్‌ఎస్‌ఈకి సంబంధించిన చట్టపరమైన, నియంత్రణాత్మక ఫ్రేమ్‌వర్క్, మేనేజ్‌మెంట్ సిస్టమ్ అభివృద్ధి, భద్రతా ప్రమాణాలు, అత్యవసర పరిస్థితులను సమర్ధవంతంగా నిర్వహించే విధానం తదితర అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ సర్బేష్ మిశ్రా, ఎం కామరాజన్, ప్రొఫెసర్ విష్ణు నంబూదిరి, ఇండస్ట్రీ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీకర్ ఈ అంశాలపై సెషన్లు నిర్వహించారు.